# పర్యావరణం.. పరిశుభ్రత అందరి బాధ్యత

## పరిశుభ్రత పాటిస్తే రోగాలు దూరం..

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్

అధికారులు, సిబ్బందికి సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్

సారపాక, ఆగస్టు 8: స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అధికారులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అధనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు, ఐకేపీ మహిళలు, సిబ్బందితో సమావేశం నిర్వహించి పచ్చదనంపై చర్చించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో సునీల్‌శర్మ, ఐకేపీ ఏపీఎం నాగార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

బూర్గంపహాడ్, ఆగస్టు 8: భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## క్రీడాకారిణికి సన్మానం

అశ్వాపురం, ఆగస్టు 8: రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో 7వ తేదీన జరిగిన అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని అఫ్రీన్ అండర్–16 విభాగంలో బంగారుపతకం సాధించింది. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో ప్రిన్సిపాల్ శేషుబాబు ఆఫ్రిన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాల్వంచ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నా..

### ప్రజలతో ఎమ్మెల్యే కూనంనేని ముఖాముఖి

పాల్వంచ, ఆగస్టు 8: పాల్వంచ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజలతో ఎమ్మెల్యే ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు తెలిపారు. పాల్వంచ మండల, పట్టణ పరిధిలో అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ ఢాకు నాయక్, మున్సిపల్, రెవెన్యూ, ఎలక్ట్రికల్, పబ్లిక్ హెల్త్, పంచాయతీరాజ్ శాఖల డీఈలు, ఏఈలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో తగ్గని వరద ఉధృతి

చండ్రుగొండ, ఆగస్టు 8: రెండు రోజులుగా కురిసిన వర్షాలకు మండలంలో వరద ఉధృతి ఇంకా కొనసాగుతుంది. గురువారం సీతాయిగూడెం–చండ్రుగొండ గ్రామాల మధ్య ఎదుళ్లవాగుపై ఉన్న చప్టాపై నుంచి వరద ఉధృతిని ఎంపీడీవో అశోక్, పోలీస్ సిబ్బంది పరిశీలించారు. చప్టాపై నుంచి వాహనాలు, ప్రయాణికులు రాకుండా చూడాలని పంచాయతీ సిబ్బంది, పోలీసులకు సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ కనకం తనూజ తెలిపారు.

## చెరువును తలపిస్తున్న ఉట్లపల్లి పాఠశాల

చెరువును తలపిస్తున్న ఉట్లపల్లి పాఠశాల

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 8: మండల పరిధిలోని ఉట్లపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో వర్షపు నీరు చేరడంతో చెరువును తలిపిస్తుంది. పాఠశాలలో 80 మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. దోమలు విపరీతంగా పెరిగాయని, వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేందుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

MADEENA B.Ed COLLEGE
(Recognised by NCTE, Affiliated to Kakatiya University Approved by Govt.of T.S)
VEPALAGADDA(V), SUJATHANAGAR(M), BHADRADRI KOTHAGUDEM
(Dist) T.S. Phone No:7989847599, Email : Id: madeenabedcollege@gmail.com
WANTED FACULTY
Applications are invited from the qualified candidates for appointment to the post of Biological Science, Social Studies, English & Telugu Faculty as per the NCTE & Kakatiya University norms. Interested candidates may send their resumes personality or above mail-id along with relevant certificates on or before 14-08-2024.
Date: 09-08-2024 Sd/- SECRETARY & CORRESPONDENT

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
CHANGE OF NAME
I, THURRAM NAGAMANI CHANGED MY NAME AS TURRAM NAGAMANI W/O.SODE CHAKRAPANI, R/O. Q.NO. D-29, APJENCO COLONY, PALONCHA -507115, BK DIST.
Kmm
డాక్యుమెంట్లు పోయినవి
ది.05-07-2024న మేము, ఖమ్మం జిల్లా, శ్రీనివాసనగర్ నుండి గాంధీచౌక్ వస్తుండగా మార్గమధ్యలో మా ల్యాండ్ డాక్యుమెంట్లు పోయినవి. సదరు డాక్యుమెంట్ నెం.3126/2010, 1వ పుస్తకం, 26.10.2010న రిజిస్ట్రేషన్ దస్తావేజు మరియు దానికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ దస్తావేజు నెం. 10811/2007, రిజిస్ట్రేషన్ తేది : 26.10.2010గా వున్నది. ఎవరికైనా డాక్యుమెంట్లు దొరికినచో సంప్రదించగలరు.
అనుముల వరలక్ష్మి, భర్త : దేవేంద్రచారి.
Cell :7731869248, 8688449137
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 8: పట్టణంలోని 15వ వార్డులో నిర్వహిస్తున్న యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను గురువారం స్వచ్ఛదనం– పచ్చదనం జిల్లా ప్రత్యేక అధికారి వీపీ గౌతమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ వైద్యులతో మాట్లాడారు. అనంతరం ప్రగతిమైదాన్‌లో మొక్కలు నాటి పరిశీలించారు. 13వ వార్డులో రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించారు. ఆయన వెంట కలెక్టర్ జితేష్ వి పాటిల్, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ శేషాంజన్ స్వామి, కౌన్సిలర్లు ప్రసాద్, లక్ష్మణ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

చుంచుపల్లి, ఆగస్టు 8: స్వచ్ఛదనం –పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా ప్రత్యేక అధికారి వీపీ గౌతమ్ మండలంలో పర్యటించారు. విద్యానగర్ పంచాయతీలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌ను పరిశీలించారు. అనంతరం రుద్రంపూర్ పంచాయతీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన మెడిసినల్ ప్లాంట్స్, టాల్ ప్లాంట్స్, స్కూల్ గార్డెన్, కమ్యూనిటీ ప్లాంటేషన్, మొక్కల విశిష్టతను కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జడ్పీ సీఈవో చంద్రశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి రమణారావు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో...

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 8: జీవకోటికి ఆధారమైన పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని మండల ప్రత్యేక అధికారి, వెటర్నరీ ఏడీ ప్రప్‌కుమార్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో హెచ్ఎం హరిత అధ్యక్షతన విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి ప్రసాదరావు, పీహెచ్‌సీ వైద్యులు డా.రామదాసు, ఉపాధ్యాయులు సీహెచ్ నర్సింహారావు, ఆరోగ్య, అంగన్‌వాడీ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఆవరణలో మొక్క నాటుతున్న డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్, డా.రేవంత్

## పీహెచ్‌సీ సిబ్బంది అందుబాటులో ఉండాలి

ఆళ్ళపల్లి, ఆగస్టు 8: వ్యాధులు ప్రజలుతున్న తరుణంలో పీహెచ్‌సీ సిబ్బంది అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్ అన్నారు. గురువారం ఆయన మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. స్వచ్ఛదానం–పచ్చదనంలో భాగంగా ఆనంతోగు ఆశ్రమ బాలికల పాఠశాలలో డా.రేవంత్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఎంపీడీవో శ్రీను, ఎంపీవో శ్రీనివాస్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 8: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని వైద్యాధికారి ప్రియాంక అన్నారు. గురువారం మండలంలో వైద్య సిబ్బంది ఫీవర్ సర్వే నిర్వహించి, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.

## పీహెచ్‌సీ ఆధ్వర్యంలో..

సారపాక, ఆగస్టు 8: మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల నివారణకు వైద్యురాలు లక్ష్మిసాహితీ గురువారం పారిశుధ్య పనులు చేపట్టారు. లక్ష్మీపురం బీసీ వసతి గృహంలో 92 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు.

## పరిశుభ్రతపై అవగాహన..

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 8: మున్సిపాలిటి పరిధిలోని 25వ వార్డులో కౌన్సిలర్ సాహేరా బేగం ఆధ్వర్యంలో పరిశుభ్రతపై ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ప్రతీ ఇంటికి రెండు మొక్కలు పంపిణీ చేశారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.

నీటి కుంటలో ఆయిల్ బాల్స్‌ను వదులుతున్న వైద్యాధికారి ప్రియాంక

## కొత్తగూడెంలో..

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 8: స్వచ్ఛదనం– పచ్చదనంలో భాగంగా నాల్గవ రోజు ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగాయి. 26వ వార్డులో ఫీవర్ సర్వే, డాగ్ సర్వే, శానిటేషన్, మొక్కలు నాటడం, ఇంకుడు గుంటలు తీయించడం, మురికి గుంటల్లో వాటర్ బాల్స్ వేయడం, శ్రమదానం చేయడం తదితర పనులు చేయించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన

వైద్య పరీక్షలు నిర్వహించి మాట్లాడుతున్న డాక్టర్ రేణుకారెడ్డి

పర్ణశాల, ఆగస్టు 8 : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పర్ణశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రేణుకారెడ్డి ఆధ్వర్యంలో పర్ణశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం నేతృత్వంలో సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా, పైలేరియా గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం, పంచాయతీ సెక్రటరీ నాగేశ్వరరావు, పీహెచ్ ఎన్ నరసమ్మ, హెచ్‌వీ అమ్మాజీ, ఏఎన్ఎంలు సావిత్రి, నరసమ్మ, సబ్ సెంటర్ పర్ణశాల ఆశాలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

బూర్గంపహాడ్, ఆగస్టు 8: ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.27వేల చెక్కును బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ గురువారం బాధితుడు గుండెపూడి శ్రీనివాసరావుకు అందజేశారు. ఆకోజు సునీల్‌కుమార్, చిట్టిమళ్ల అనిల్, తూతిక ప్రకాష్ పాల్గొన్నారు.

## ముగ్గురు ఎస్సైలకు స్థానచలనం

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 8: జిల్లాలో ముగ్గురు ఎస్సైలకు స్థానచలనం కల్పిస్తూ ఎస్పీ బిరుదురాజు రోహిత్ రాజు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. బూర్గంపాడు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న బి.సురేష్‌ను పాల్వంచ రూరల్ ఎస్సైగా, అక్కడ విధులు నిర్వర్తిస్తున్న బి. శ్రీనివాస్‌ను వీఆర్‌కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. సీసీఎస్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న కె. సుమన్‌ను పాల్వంచ టౌన్ ఎస్సైగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఏకరూప దుస్తులు పంపిణీ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 8: మున్సిపాలిటీ పరిధిలోని న్యూగొల్లగూడెం ప్రభుత్వపాఠశాలలో గురువారం విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థులకు వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు.

## నైపుణ్యాల అభివృద్ధిపై శిక్షణ

పాల్వంచ రూరల్, ఆగస్టు 8: విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యం కలిగి ఉండాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మ అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యువకులకు గురువారం ఐటీసీ ప్రథమ్ ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. అధ్యాపకులు డాక్టర్ మాధవి, వెంకటేశ్వర్లు విద్యార్థులకు పలు విషయాల పట్ల అవగాహన కల్పించారు.

## కిన్నెరసాని నుంచి నీటి విడుదల

పాల్వంచ రూరల్, ఆగస్టు 8: కిన్నెరసాని ప్రాజెక్టు నుంచి గురువారం రాత్రి 5 వేల క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. పూర్తిస్థాయి నీటి మట్టం 407 అడుగులు కాగా, ప్రాజెక్టులో ఇన్‌ఫ్లో 4 వేల క్యూసెక్కులు ఉండడంతో ఒక గేటు ఎత్తి 5 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు.

## మత్తడి పోస్తున్న చెరువులు

### మిషన్ కాకతీయతో నిండుకుండలుగా తటాకాలు

### కేసీఆర్ పాలనతోనే పుష్కలంగా పంటలు

దుమ్ముగూడెం, ఆగస్టు 8 : ఇటీవల కురిసిన వర్షాలకు ఏజెన్సీ మండల వ్యాప్తంగా చెరువులు పూర్తిస్థాయిలో నిండి మత్తడి పోస్తున్నాయి. మండలంలో 11 పెద్ద చెరువులు, 226 చిన్న చెరువులు జలకళను సంతరించుకున్నాయి. గత కేసీఆర్ ప్రభుత్వంలో 226 చిన్నచెరువులు ఉండగా 135 చెరువులను మిషన్ కాకతీయ పథకంలో మరమ్మతులు చేపట్టారు. 11 పెద్ద చెరువులకు ట్రిపులార్, మిషన్ కాకతీయ కింద మరమ్మతులు చేపట్టడంతో ఆ చెరువులన్నీ ఆయకట్టు రైతులకు వరప్రసాదంగా మారాయి. కొంగవాగు, గంగోలు, పరికెలవాగు, పోట్ల వారిచెరువు, బోసికుంట, అల్లివాగు, పిన్నమనేని వసంతకిషోర్ చెరువు, మారాయిగూడెం పాతచెరువు తదితర చెరువులన్నీ వరదనీటితో నిండి అలరారుతున్నాయి. దీంతో రైతులు కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయతోనే నేడు పంటలు పుష్కలంగా పండించుకుంటున్నామని...కేసీఆర్ పనితీరును మెచ్చుకుంటున్నారు. అన్నదాత సంక్షేమం కోసం అనేక పథకాలను కేసీఆర్ ప్రవేశపెట్టారని, నాటి పాలనను కీర్తిస్తూ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మత్తడిపారుతున్న గంగోలు చెరువు

## న్యాయవాదులపై దాడికి ఖండన

ఇల్లెందు రూరల్, ఆగస్టు 8: జనగాం బార్ అసోసియేషన్ న్యాయవాద దంపతులను దూషించి దాడికి పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని ఇల్లెందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వర్‌రావు అన్నారు. గురువారం ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో నిరసన తెలిపారు. నేడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ చేపడుతున్నామన్నారు. ఎస్. మల్లికార్జున్‌రావు, మేకల దుర్గయ్య, దంతాల ఆనంద్, సుడిగాలి వెంకటనర్సయ్య, పి. బాలకృష్ణ, జున్ను ఐలయ్య, తాండూరు మహేశ్వర్‌రావు, కొండ నారాయణ, కలవల సుధాకర్, పొన్నం అనిల్, ఎస్. సత్యనారాయణ, పి. ధనుంజయ్‌రావు పాల్గొన్నారు.

### భద్రాద్రి బార్ అసోసియేషన్ నిరసన

బూర్గంపహాడ్, ఆగస్టు 8: భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాచలం ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు నిరసన తెలిపారు. న్యాయవాదులు టి.చైతన్య, పి.శ్రీనివాసరావు, ఎంవి.రమణ, విద్యాధరి, బండారు రమేష్‌బాబు, పేరాల వెంకటేశ్వర్లు, ఎం.వీ.ప్రసాదరావు, పర్శిక సోమరాజు, కాపుల ప్రకాష్‌రావు, పామర్తి తిరుమలరావు, నవీన్‌కుమార్, సీనియర్ న్యాయవాదులు కొడాలి శ్రీనివాసన్, రావి రామ్మోహనరావు, రేవూరి జయరాజు, శ్రీమన్నారాయణ, అవులూరి సత్యనారాయణ, పేరాల నాగరాజు, రాము, బండారు అరుణ్‌చంద్, పడిసిరి శ్రీనివాసరావు, పాయం రవివర్మ, భాస్కరరావు, మల్లేష్, తరుణి, మహేశ్వరరావు, గౌతమ్‌కుమార్, సతీష్, అరుణశ్రీ, సంధ్య, భరణి కార్తీక్, నరేష్, ప్రవీణ్‌కుమార్, సురేష్ పాల్గొన్నారు.

### న్యాయవాదుల విధుల బహిష్కరణ

దమ్మపేట, ఆగస్టు 8: ఈ నెల 5వ తేదీన జనగాంలో న్యాయవాదులపై పోలీసుల దాడిని ఖండిస్తూ దమ్మపేట కోర్టులో న్యాయవాదులు బహిష్కరించారు. మారం సతీష్‌కుమార్, లక్కినేని నరేంద్రబాబు, గొంది మురళిమోహన్, వెంకటరమణ, బాలరాజు పాల్గొన్నారు.

## ఉచిత విద్య, వైద్యం పేదల దరిచేరాలి

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 8: ఉచిత విద్య, వైద్యం అందుబాటులోకి వచ్చినప్పుడే పేదలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గంలోని 177 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.53.34 లక్షల విలువైన చెక్కులను గురువారం పట్టణంలోని శేషగిరిభవన్‌లో ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్య, వైద్యం ప్రజలకు ప్రాథమిక హక్కు అని, ఉచితంగా అందించాల్సిన బాధ్యత పాలకులపై ఉంటుందన్నారు. సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, కంచర్ల జమలయ్య, భూక్యా దస్రు, కందుల భాస్కర్, కుమారి హన్మంతరావు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## రైలు కిందపడి 15 మేకలు మృతి

అశ్వాపురం, ఆగస్టు 8: అశ్వాపురం రైల్వేస్టేషన్ సమీపంలోని కొమ్ముగూడెం రైల్వేగేట్ వద్ద బుధవారం సాయంత్రం రైలుకింద పడి 15 మేకలు మృతిచెందాయి. బాధితులు తెలిపిన వివరాలు.. తురుములగూడెం తండాకు చెందిన దరావత్ సుక్యాకు చెందిన 11 మేకలు, బానోత్ తులసియాకు చెందిన 8 మేకలు, బానోత్ అటియాకు చెందిన 5 మేకలు, ధరావత్ వీరన్నకు చెందిన ఒక మేక, బానోత్ అర్జున్‌కు చెందిన రెండు మేకలు రైల్వేస్టేషన్ సమీపంలో మేతమేపుకుని సాయంత్రం ఇంటికి వసున్నారు. వర్షం రావడంతో మేకలు పరుగులు తీస్తూ రైలు గేటు దాటుతుండగా అదే సమయానికి రైలు రావడంతో 15 మేకలు మృతిచెందాయన్నారు. మేకల మృతితో నష్టపోయామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని వాపోయారు.

## పిచ్చికుక్క దాడిలో ఇద్దరికి గాయాలు

టేకులపల్లి, ఆగస్టు 8: పిచ్చికుక్క స్వైరవిహారం చేయడంతో ఇద్దరికి గాయాలైన ఘటన మండలంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. మండలంలోని సులానగర్‌లో కాలె వంశీకుమార్, సూరేపల్లి వెంకటయ్యపై పిచ్చికుక్క దాడిచేసి గాయపరిచింది. కుటుంబసభ్యులు వారిని స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించారు.

## పోలీసుల తనిఖీలు..

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 8: మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటిని నిర్మూలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నది. అందులో భాగంగానే గురువారం పోలీసులు పట్టణంలోని పలు అనుమానిత వ్యక్తుల ఇళ్ళలో జాగిలాలతో తనిఖీ చేశారు. వీటితో పాటు జనసంచారం కలిగిన ప్రదేశాల్లో ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్‌లో జాగిలాలతో పరిశీలించారు. తనిఖీల్లో ఎటువంటి మత్తు, గంజాయి లభించలేదు. తనిఖీల్లో స్టేషన్ కానిస్టేబుల్స్ సంతోష్, రామారావు తదితరులు ఉన్నారు.

## విషపురుగు కుట్టి ట్రాక్టర్ డ్రైవర్ మృతి

గుండాల, ఆగస్టు 8: పొలం పనుల్లో నిమగ్నమైన క్రమంలో విషపురుగు కరిచి ట్రాక్టర్ డ్రైవర్ మృతిచెందిన ఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. మండలంలోని కోనేరుగూడెం గ్రామానికి చెందిన సనప రవి (35) బుధవారం ట్రాక్టర్‌తో పక్క గ్రామంలోని మరో రైతు పొలం దమ్ము చేయడానికి వెళ్లాడు. పొలంలో మట్టిపెల్లలు ఉండడంతో కాలుతో వాటిని తొక్కగా కాలుకు ఏదో కుట్టినట్టు అనిపించిగా గ్రహించలేదు. ఇంటికి వచ్చిన తరువాత రాత్రి నాలుక మందపడడం, శరీరమంతా తిమ్మిర్లు పడడంతో 108 ద్వారా గుండాల ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించగా పరిస్థితి విషమించి మృతిచెందాడు. మృతుడికి భార్య స్వరూప, కుమారుడు ఉన్నారు.

## వృత్తి శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్ష

రామవరం, ఆగస్టు 8: సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ ఆర్‌సీవోఏ క్లబ్‌లో గురువారం సేవాసమితి ఆధ్వర్యంలో వృత్తి విద్య శిక్షణ పొందిన మహిళలకు రాతపరీక్ష నిర్వహించారు. మొత్తం 159 మందికి 151 మంది రాత పరీక్ష రాశారు. సీనియర్ పీవో దేవదాస్, విజయ సందీప్, పద్మజా కోటి రెడ్డి, ఉషాశ్రీ ప్రహ్లాద్, డీఎస్ శివకుమార్ పాల్గొన్నారు.

## రౌడీ షీట్ ఉన్న వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలి

రామవరం, ఆగస్టు 8: రౌడీషీట్, సస్పెక్ట్ షీట్ ఉన్న వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. కొత్తగూడెం టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వారికి డీఎస్పీ కౌన్సిలింగ్ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో జరిగేందుకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టూటౌన్ సీఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారా పట్టివేత

టేకులపల్లి, ఆగస్టు 8: మండలంలోని తావుర్యాతండా పంచాయతీ కొక్యాతండాకు చెందిన గుగులోత్ లచ్చ ఇంట్లో 5 లీటర్ల నాటు సారాను పోలీసులు పట్టుకున్నారు. సారా స్వాధీనం చేసుకొని బాధితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.సురేష్ తెలిపారు.

## ప్లాస్టిక్ వినియోగంతో అనారోగ్యాలు

ఇల్లెందు రూరల్, ఆగస్టు 8: ప్లాస్టిక్ వస్తువుల వినియోగంతో అనారోగ్యాల బారిన పడతామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.ప్రభాకర్‌రావు అన్నారు. గురువారం కరెంటాఫీస్ ఏరియాలో నేచర్ పార్కులో విద్యార్థులతో కలిసి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్‌కు బదులు పేపర్, గోనెసంచులను వినియోగించాలన్నారు. కృష్ణవేణి, సుజాత, రాకేష్ శ్రీరామ, బి. శ్రీదేవి, పి. వెంకటేశ్వర్లు, జి. శేఖర్, సరిత, రాజు, సీహెచ్ రమేష్, సురేంద్రకుమార్, ఎస్. ఈశ్వర్, యం.రాజు తదితరులు పాల్గొన్నారు.

## జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇల్లెందు రూరల్, ఆగస్టు 8: విద్యార్థులు జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కొమరారం పీహెచ్‌సీ వైద్యురాలు లోహిత అన్నారు. గురువారం మండలంలోని చెన్నంగుల గడ్డ ఏహెచ్ఎస్ బాలుర హాస్టల్‌లో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం 45 మందిని పరీక్షించగా 4 గురికి టైఫాయిడ్ జ్వరం ఉన్నట్లు గుర్తించారు. హాస్టల్ సిబ్బంది, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బస్‌పాస్‌లు

చండ్రుగొండ, ఆగస్టు 8: మండల కేంద్రంలో